తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
06 జూన్ 2025
పేజీలు : 8
Follow :

## మన నుంచే మార్పు ప్రారంభం కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కలెక్టరేట్ ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తూ వాటి డిస్పోజల్ పకడ్బందీగా చేయాలి
- పర్యావరణ దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏక్ పెడ్ మాకేనామ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి,జూన్ 05(జనంసాక్షి) :** సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, మనం ముందు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు



నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట మొక్కలు నాటాలని తద్వారా ఉష్ణోగ్రత ను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మనం వినియోగించిన ప్లాస్టిక్ చెత్త సెగ్రిగేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకం నివారించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని, ప్రజలలో మనం ఆశిస్తున్న మార్పు మనం ప్రారంభం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి శివయ్య, అటవీ శాఖ సిబ్బంది,జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ లోని బెస్ట్అవైలబుల్ పాఠశాలలో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, జూన్ 05 (జనంసాక్షి) :** కమీషనర్ గిరిజన సంక్షేమ శాఖ,హైదరాబాద్, తెలంగాణ జిల్లాలో 2025-26 వ సంవత్సరమునకుగాను "బెస్ట్అవైలబుల్ స్కూల్" సందు గిరిజన విద్యార్థిని విద్యార్మ లకు ప్రవేశము నిమిత్తము నుతనముగా (05) సీట్లు కేటాయించనైనది. 3వ



తరగతిలో లంబాడ బాలికలకు (1) బాలురకు (1) చొప్పున మరియు ఎరుకల బాలురకు (1) చొప్పున చొప్పున కేటాయించనైనది.

మిగతా2లో

## తెలంగాణ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### రాష్ట్ర మంత్రులకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి

వార్తా మెయిన్ పేజీలో





## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

- 'భూభారతి'తో భూ సమస్యల శాశ్వత పరిష్కారం
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**వేములవాడ రూరల్ (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు.సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబుబాకర్ , ఆర్ ఐ బాలు,సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**బోధన్, జూన్ 5 ( జనంసాక్షి ) :** రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. రుద్రూర్ మండలం రాణంపల్లి, సాలూర మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని



ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను కలెక్టర్

మిగతా 2లో

# సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించా లని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచిం చారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తు దారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పు కోకూడదని, సదస్సులో అర్జీలు అందిం చేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించా లని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డు ల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచిం చారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హు లైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే



భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుం దని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహశీల్దార్ శశిభూషణ్, సంబం ధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

○ రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి ○ స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి
○ ఎరువులు విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వేములవాడ(జనంసాక్షి) :** జిల్లాలో ఎరువులు ,విత్తనాలు నిబంధనలు ప్రకారం విక్రయించాలని సంబంధిత అధికారు లను, విక్రయదారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం వేముల వాడ పట్టణంలోని హనుమాన్ ఎంటర్ప్రైజెస్, విత్తనాలు, శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు , విత్తనాలు విక్రయ దుకాణాలను , గోదాములను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పట్టణంలోనే దుకాణాల్లో విత్తనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువుల దుకాణం లోని సేల్స్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేయగా రిజిస్టర్ల ప్రకారం గోదాములో ఎరువులు లేనట్లు గమనించి సదరు దుకాణంలో అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించని యెడల ఈ షాపును సీజ్ చేయవలసిందిగా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని , కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో ,జిల్లా వ్యవసాయ



అధికారి అఫ్జలి బేగం, వ్యవసాయ సంచాలకులు వేములవాడ డివిజన్ రామారావు,ఏవో సాయి తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,జూన్ 05(జనంసాక్షి) :** విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,ఎంఈఓ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి అమర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో జరిగిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓల వర్క్ షాప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి విద్యా సంవత్సరం మొదలవుతుందని , కావున పాఠశాల ప్రారంభం నుండే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మరియు ఎంఈఓ లు అందరూ కూడా వృత్యంతర శిక్షణ పొంది ఉన్నారని ,కావున బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రతి విద్యార్థి యొక్క బోధన సామర్థ్యాలను పెంచాలని గత సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ .ఎల్. ఎన్ అంత్య పరీక్షల్లో 69% అచీవ్మెంట్ పొందడం జరిగిందని, ఈసారి విద్యార్థులు ధారాళంగా చదవడంలో అర్థం చేసుకొని రాయడంలో మరియు గణిత సామర్థ్యాలను చాలా చక్కగా చేయడంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ఎంఈఓ లు ప్రతినెల జరిగే కాంప్లెక్స్ సమావేశా లలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 85% అచీవ్మెంట్ ప్లానింగ్ చేసుకోవాలని దీనికి అన్ని విధాలుగా జిల్లా విద్యాశాఖ సహాయ సహకారాలు అంది స్తుందని, ప్రతినెల సందర్శించిన పాఠశాల లో సమీక్షలు నిర్వహించి ఎక్కడైతే సామర్థ్యాలు పెంచాలో అక్కడ ఉపాధ్యాయులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషి





చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏ.ఎం.ఓ. పి.ఎం షేక్ ,ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ లోని బెస్ట్ఎంబుల్ పాఠశాలలో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశం - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

5వ తరగతిలో గోండు బాలురకు (1) చొప్పున కేటాయించేవైనది. 8వ తరగతిలో లంబాడ బాలికలకు (1) చొప్పున కేటాయించవైనది. అభ్యర్థులు పెద్దపల్లి జిల్లాకు చెందినవారై యుండి వారియొక్క తల్లి తండ్రుల వార్షిక ఆదాయము రూ.2,00,000/- (రెండు లక్షలు) అర్బన్ ఏరియాలో మరియు రు.1,50,000 (ఒక లక్ష యాభై వేలు) రూరల్ ఏరియాలో ఉండి షెడ్యూల్డ్ తెగల (ఎస్.టి.) కుటుంబాలకు చెందిన 3వ, 5వతరగతి మరియు 8వ తరగతి వందు ప్రవేశము కొరకు విధ్యార్థిని, విద్యార్థ్యుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. ధరఖాస్తులు తేది. 09-06-2025 నుండి 17-06-2025 సాయంత్రము 5 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కరీంనగర్ కార్యాలయములో సమర్పించవలెను. పూర్తిచేసిన ధరఖాస్తులు తగు దృవీకరణ పత్రములతో(ఆదాయము, కులము,పుట్టిన తేదీ) మీసేవా నుండి మరియు స్టడీ సర్టిఫికెట్, (పరిబంధిత పాఠశాల నుండి) ఆధార్ కార్డ్ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు(2) తేది.17-06-2025 సాయంత్రము 5 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కరీంనగర్ కార్యాలయములో సమర్పించవలెను. తరువాత వచ్చిన ధరఖాస్తులు స్వీకరించబడవు.తేది.20-06-2025 రోజున విద్యార్థిని, విద్యార్థులకు లాటరి పద్ధతి ద్వారా ఎంపిక చేయబడును. ఒక కుటుంబమునుండి ఒకరికి మాత్రమే ప్రవేశము ఉంటుంది. మిగిలిన వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కరీంనగర్గారి కార్యాలయములో సంప్రదించ గలరు. కార్యాలయము వాట్సాప్. ఫోన్ నెం. 9652118867.

# పర్యావరణాన్ని కాపాడుకోవాలి

### జడ్జి దుర్గం గణేష్

**సుల్తానాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :** పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ




దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు కోసం మొక్కలను నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.అనంతరం న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులుతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని గంగపుత్ర సంఘం వారి ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకొన్నారు.తాత ముత్తాతల కాలం నుండి హైందవ సంస్కృతిని రక్షిస్తూ గ్రామాల్లో పోచమ్మ తల్లికి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.మూల వాగులో, ఆలయ పరిసరాల్లోకి మురికి నీరు కలవకుండా రూ.,3 కోట్లకు పైగా నిధులు వెచ్చించి పైపులైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.భక్తుల సౌక్యార్థం బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.60 లక్షలతో ప్రభుత్వానికి నివేదికలు పంపించామన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్, బింగి మహేష్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమరయ్య తదితరులు ఉన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌కు

- ఖనిలో కోలేటి పుట్టినరోజు వేడుకలు..

**గోదావరిఖని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను గురువారం గోదావరిఖని పట్ట ణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గోదావరిఖని గాంధీ నగర్‌లోని ఎండిహెచ్ డబ్ల్యూ ఎస్ ఆశ్రమంలో కోలేటి సేవాదళ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ యూత్ లీడర్ పల్లె రమేష్ కోలేటి దామో దర్ జన్మదినం సందర్భంగా పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పల్లె రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల పాటు పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ గా రాష్ట్రంలోని పోలీ స్ స్టేషన్ లను ఆధునికరించడం జరిగిందని అన్నా రు. కోలేటి దామోదర్ ఇంకా ఉన్నత పదవులను చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని, నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోలేటి సేవాదళ్ సభ్యులు పాణి, శ్రీమాన్,చందర్, నిఖిల్, సుమన్, చోటు,కార్తీక్,చరణ్,సిద్ధు,రాంబాబు పాల్గొన్నారు.

**తబిత ఆశ్రమంలో..**

రామగుండం పట్టణంలో తబిత ఆశ్రమంలో రామ గుండం ముద్దుబిడ్డ మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరే షన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి. కోలేటి దామోదర్ జన్మదిన సందర్భంగా మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో తబిత ఆశ్రమంలో కేకు, పండ్లు పంపి ణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్, టిఆర్ వికెఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణమూర్తి, రామగుండం పట్టణ మహిళ నాయకురాలు, దామోదర్ ఫాలోవర్స్ , పాల్గొన్నారు.

**ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో..**

రామగుండం ముద్దుబిడ్డ...తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్, పెద్దపల్లి జిల్లాలోని రాగినేడు గ్రామంలోని శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణకర్త కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను వీర్లపల్లి లోని శ్రీఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా విశాల కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు పి.టి.స్వామి విచ్చేశారు.గోదావరిఖని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు చిదురాల రవీం దర్, తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు బల్లు చంద్రప్రకాష్ గుప్త, కిరాణా మర్చ




ంట్ అసోసియేషన్ అధ్యక్షులు చొక్కారపు వెంకటే శ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిటి. స్వామి, చిదురాల రవీందర్ తదితరులు కేక్ కట్ చేసి కోలేటి దామోదర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు.. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ కొలెటి దామోదరు సుదీర్ఘ రాజకీయ అనుభ వం ఉన్న వ్యక్తి అని, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎనలేని సేవలు అందించారని, పెద్దపెల్లి జిల్లాలోని రాగినెడు గ్రామంలో సుమారు మూడు కోట్ల రూపాయలతో శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం జరిగిందన్నారు.. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టి స మాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు... ఇంకా ఈ కార్యక్రమంలో తాటి పెల్లి రాజకుమార్, చిట్టిమల్ల కిషోర్, పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ అరుణశ్రీ

**గోదావరిఖని,జూన్ 5 (జనంసాక్షి) :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిదని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురు వారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ , సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ , ఎన్ టిపిసి , అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ , జిపిపిపిపిజి స్వచ్చంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. చెట్లను పెంచాలని అన్నారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్య లు చేపట్టాలని అన్నారు.కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రా మాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం గా ఏర్ప డ్డారు. ఈ సంధర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యా వరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియం త్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి , నగర పాలక సంస్థ డిప్యూటీ




కమిషనర్ నాయిని వెంకట స్వామి , సింగరేణి అధికారి డెనిల్ కుమా ర్ , ఆర్ఎఫ్‌సిఎల్ అధికారి వి.శుక్లా , ఎన్‌టిపిసి అధికారి కెవి రావు , అల్ట్రా టెక్ సిమెంట్ జిఎంఎస్ రెడ్డి , కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్ , కనక జ్యోతి , రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి మెప్మా టిఎంసిరజనీ , సిఓలు , ఆర్‌పిలు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటను పదిరోజుల ముందే వేసుకోవాలి



**మంథని, జూన్ 5 (జనంసాక్షి) :** వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల, బేగంపేట, సుందిళ్ల గ్రామాల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మంథని అంజని, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ.. కలెక్టర్ సూచనలకు అనుగుణంగా వరి పంటను 10 రోజుల ముందుగానే వేసుకోవాలని సూచించడం జరిగింది. దీని ద్వారా ఏప్రిల్, మే నెలలో వచ్చే వర్షాలు, వడగళ్ల నుండి రైతులు పండను కాపాడుకోవచ్చుని తెలిపారు. అదేవిధంగా కల్వచర్ల గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయం చేయడం మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని పొందే అవ కాశం ఉందని తెలపడం జరిగింది. అంతేకాకుండా భూ నేల సారం సాంద్రత పెంచి రాబోవు తరాలకు మంచి భూమిని మరియు ఆరోగ్యాన్ని అంది ంచే అవకాశం ఉందని తెలపడం జరిగింది. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వరి , ఆయిల్ పామ్ పత్తిలో వచ్చే సమస్యల గురించి తెలపడం జరిగింది. కార్యక్రమంలో కెవికె రామగిరి జిల్లా శాస్త్రవేత్తలు శ్రీనివాస్, కిరణ్ ,వెంకన్న, ఏఈఓలు అరవింద్, నవీన్, మౌనిక, మాజీ జెడ్పిటిసి గంట వెంకటర మణా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి చేయండి

## అధిక లాభాలు పొందండి శాస్త్రవేత్త లు

- చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

**గంభీరావుపేట జూన్ 5 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని గురువారం రోజు నర్మల రైతు వేదికలోప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమం " ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల వారు గంభీరావుపేట మండలం నార్మలగ్రామంలో ఘనం గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ప్రియ దర్శిని డా. వెంకటరాజం,మండల వ్యవసాయ అధికారి అల్లావుద్దీన్ పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు.

శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడండి - సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయ నాలను వినియోగించండి - నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి - కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి - భావితరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి -పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాలు 5 నుండి నుండి జూన్ 13 వరకు ఉంటాయని రైతులు తమ ఊరిలోనే జరిగే ఈ అవగాహన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్ , ముకుంద కుమార్, విద్యార్థుల నవ్య, సుభాష్, మరియు నిర్మల గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగి మర్యాద రామన్న విగ్ర ప్రతిష్ఠ



**ముస్తాబాద్ జూన్ 5 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముస్తాబాద్ పట్టణంలోని మాదిగలకు మర్యాద రామన్న పూర్వం నుండి ఉన్నటువంటి రామన్న దేవాలయాన్ని నూతన వైభవం తీసుకొచ్చి మహా యోగి మర్యాద రామన్న దేవాలయం ఏర్పాటు చేసి ప్రత్యేక విగ్ర ప్రతిష్ఠలు నిర్వహించి . గత రెండు రోజుల నుండి ఓహోం నిర్వహించి విగ్ర లను పాలాభిషేకం నిర్వహించి నా మాదిగ నాయకులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండ రాజు, మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య, సుంచు మల్లన్న, చుంచు బాబు, కొల్లూరు శంకర్ ఎడ్ల వెంకటయ్య, కొత్త మాదిగ నరస య్య, ముక్క నరసయ్య, దుబ్బాక బిక్షపతి, మల్యాల దేవయ్య, మహిళలు, వేద పండితులు, జంగం త్రినేత్రం, వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## ఘనంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి పోచమ్మ తల్లి

## నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవం



**వీణవంక జూన్ 5 (జనంసాక్షి):** వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో మాజీ సర్పంచ్ జూనుతుల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో గ్రామ దేవతలైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి పోచమ్మ తల్లి నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవంలో భాగంగా నవగ్రహ పూజ,కుంకుమ పూజ, గుమ్మడి కాయల పూజ, నిత్యార్చన,జలాధివాసం, దాన్యాధివాసం, పుష్పది వాసం, శేషాద్రి వాసం,పలాదివాసం కార్యక్రమాలు వేదమంత్రాలు వేద పండితు లతో మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చదువు లక్ష్మి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చదువు స్వరూప నరసింహారెడ్డి, ముఖ్యఅతిథి ఇదే గ్రామానికి చెందిన హైదరాబాద్ జిహెచ్ఎంసి రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి,గ్రామ యువకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ భారత్ పై రెవెన్యూ సదస్సు

- తహసిల్దార్ దత్తు ప్రసాద్



**రామగుండం, జూన్ 5 (జనంసాక్షి) :** ప్రజా పాలనలో భాగంగా రామగు ండం పట్టణంలోని 1వ డివిజన్‌లో గల విలేజ్ రామగుండంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన రామగుండం తహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో రైతులు ఎలాంటి భూమి సమస్యలు ఉన్న రైతుల వద్దకి అధికారులు వచ్చేసి సదస్సులు నిర్వహించి సమస్యను పరిష్కరిస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, నాయకులు ప్రేమ్ కుమార్, రెవెన్యూ అధికారులు ఈశ్వర్, కోటేశ్వర్ రావు, శ్రీవాణి, చంద్ర శేఖర్, సంపత్ కుమార్, రాజేందర్, ఇంతియాజ్ , సిబ్బంది , వార్డు ఆఫీసర్ సతీష్, ప్రజలు , రైతులు పాల్గొన్నారు.

## మహిళపై కుక్కల దాడి



**ముస్తాబాద్ జూన్ 5 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కుక్కలు , మహిళపై దాడి కోతుల,బెడతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టించుకోని అధికారులు కరువయ్యారు. ఓ పక్క కోతులు పెంకుటిల్లను పూర్తిగా పాడుచేస్తూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రిపేర్ చేయడం తప్పడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు వెంటనే గ్రామపంచాయతీ అధికారులు కోతుల నుండి రక్షించాలని కోరుతున్నరు.

## పేదింటి ఆడపిల్లల వివాహాలకు పుస్తే,మట్టెలు అందజేత



**కామారెడ్డి జిల్లా పరిధి జూన్ 5 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రంలలిత దంపతులు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మ్యాదరి స్వప్న నాగరాజుల కుమార్తె మ్యాదరి సదా,మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన అమృత వార్ పోషవ్వ అనుమ బోయిల కుమార్తె అమృతవార్ మహితల వివాహాలకు పుస్తె మట్టేలను, వధువులకు చీరలను శ్రీ కల్కి భగవాన్ ఆలయం ద్వారా అందజే యడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఇప్పటివరకు 33 మంది ఆడపిల్లల వివాహాలకు అందజేయడం జరిగిందని,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవకు నిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,పార్షి కామ్ శెట్టి,ఎర్రం విజయ్ కుమార్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప,పబ్బు స్వప్నలు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యత సంరక్షణకు కృషి చేయాలి



**చొప్పదండి,జూన్5 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ తమఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ సమతుల్యత, సంరక్షణ కృషి చేయాలని చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ మున్సిపల్ కమిషనర్ నాగరాజులు పిలుపునిచ్చారు .తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వంద రోజులు యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిష నర్ నాగరాజు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పట్టణ ప్రజలు మహాత్మా గాంధీ విగ్రహం నుండి కుడి చెరువు కట్ట వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అమృత్మిత్ర త్రీ ఫర్ ఉమెన్ కార్యక్రమంలో భాగంగా కుడి చెరువు కట్టపై సీఐ మున్సిపల్ కమిషనర్లు మహిళా సంఘ సభ్యురాళ్లతో మొక్కలు నాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, సాయికృష్ణ ,రెవెన్యూ సిబ్బంది సుధాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్. శివాని, సహాయకులు శ్రీధర్ రెడ్డి ,లలిత ,బిల్ కలెక్టర్ రమాదేవి ,వార్డ్ అధికారులు టౌన్ మిషన్ కోఆర్డినేటర్ అనిత, ఆర్పీలు, బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్ జూన్ 5 (జనంసాక్షి):** ముస్తాబద్ మండలం మొర్రాయిపల్లె గ్రామానికి చెందిన లక్కిడి శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మొర్రాయిపల్లె మాజీ సర్పంచ్ పద్మ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందుపట్ల చిన్న అంజిరెడ్డి దంపతులు, పాల్గొన్నారు.

## కేంద్రంలో నరేంద్ర మోది అధికారంలోకి రాగానే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది

- గీతామూర్తి

**కామారెడ్డి జిల్లా ప్రతినిది జూన్ 5 (జనంసాక్షి):** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి మాట్లాడుతూ దేశం నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టిన నాటి నుండి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ 11 సంవత్సరాలలో భారత్ 3 వ ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందిందని అన్నారు. డిఫెన్స్ విభాగంలో అత్యంత పటిష్టంగా మారిందని ఆపరేషన్ సింధూర్ దీనికి ఉదాహరణ అని అన్నారు. దౌత్య పరంగా ఇప్పుడు భారత్ అన్ని దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా బలమైన మిత్ర పక్షంగా ఎదిగిందని అన్నారు. ఇంటా బయట అందరి మన్ననలు పొంది భారత్ ను విశ్వగురువుగా తీర్చి దిద్దే ప్రయత్నంలో నరేంద్ర మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని బూత్ స్థాయిలో అందరికీ వివ రించే విధంగా రాష్ట్ర శాఖ కార్యక్రమాల రూపకల్పన చేసిందని వాటిని గ్రామ స్థాయిలో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, మాజీ ఎమ్మెల్యే అరుణతార, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రంజిత్ మోహ న్, పైలా కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేం దర్ రెడ్డి, రవీందర్ రావు, రాము అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, లింగారావు నాయకులువేణు,సంతోష్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి,పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి

- విరాళం అందించిన
- యఫ్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక జూన్ 5 (జనంసాక్షి):** వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో భూలక్ష్మి,మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి గ్రామశిల సహిత పోచమ్మ దేవతా ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమాలకు బొంతుపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో జరుగునున్న శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి జరగబోయే నూతన విగ్రహ మహోత్సవ కార్యక్రమానికి ఆర్థిక సహాయం కోరగా నేను ఉన్నానంటూ ఆ గ్రామానికి వెంటనే తన వంతుగా భారీ ఆర్థిక సాయంగా నాడు తాత పాడి సుధాకర్ రెడ్డి నేడు మనవడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆపదలో ఉన్న వారికి సహాయం చేసుకుంటూ నేను ఉన్నానంటూ పేదల పెన్నిధి యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి మహోత్సవ కార్యక్రమాలకు 20,000 రూపాయలను వారి ఆదేశాల మేరకు విరాళంగా తన అనుచరులతో గురువారం రోజున అందజేశారు. బొంతుపల్లి గ్రామ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే మా గ్రామంలో జరగనున్న శ్రీ భూలక్ష్మి,మహాలక్ష్మి, బొడ్రాయి,పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాప మహోత్సవ ఈ కార్యక్రమాలకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి విరాళం అందించారు. మా పక్షాన మా గ్రామ ప్రజల పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, మాజీ సర్పంచ్



చదువు లక్ష్మి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చదువు సరూప నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ జూనుతుల జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి,అమృత ప్రభాకర్,రత్నాకర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి,నల్లగొని రమేష్,వెన్నంపల్లి నారాయణ, దాసరపు లోకేష్, తాళ్లపల్లి కుమారస్వామి,వంశీకృష్ణ,తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1 జిఎం కార్యాలయం ఆవరణలో

- ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**గోదావరిఖని, జూన్ 5 (జనంసాక్షి) :** కార్పొరేట్ ఆదేశాల మేరకు గురువారం ఆర్జి 1 ఏరియా జి.యం కార్యలయం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆర్జీ-1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ హాజరు అయి జియం కార్యాలయ సిబ్బందికి అందరి చేత పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు పాటు పడాలని ప్రతిజ్ఞ నిర్వహించటము జరిగినది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కార్పొరేట్ వారి ఆదేశాల మేరకు జూన్ 5 పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని దానికి ప్రతి ఒక్కరు తప్పని సరిగా పర్యావరణ పరిరక్షణకు పాటు పాడాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతముగా పెరిగిపోతున్నదని దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటలని అదే విధంగా మనం పీల్చే గాలి త్రాగే నీరు మరియు పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించుకొని వాటిని మనం కలుషితం కాకుండా నివారించి పర్యావరణాన్ని , ప్రకృతిని మనం కాపాడుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ ద్వారా మొక్కలను నాటటమే కాకుండా వాటిని పునర్జీవం కూడా కల్పిచటం జరుగుతు ందని సింగరేణి పరీవాహక ప్రాంతాలలో అత్యధిక శాతం మొక్కలను నాటటం జరుగుతుందని జియం తెలిపారు. ప్రతి ఒక్కరు కుడా ప్లాస్టిక్ వాడటం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ జియం క్వాలిటీ బైద్య, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సిఎంఓఏఐ శ్రావణ్ కుమార్, ఏఐటియుసి ప్రతినిది రాజు, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఇతర అధికారులు నాగేశ్వర్ రావు, దాసరి వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, కుమార స్వామి, జితేందర్ సింగ్, సాయి ప్రసాద్, ధన లక్ష్మి బాయి, బీమా, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, ఇతర అధికారులు, జీఎం ఆఫీస సిబ్బంధి పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరూ కావడంతో లబ్దిదారుల ఆనందం



**నిజాంసాగర్ జూన్ 5(జనంసాక్షి):** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేద వాడి సొంత ఇంటి కలన నెరవేర్చలేక పోయిందని ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు సాక్షంగా సొంతింటికలను నెరవేరుస్తుందని నిజంసాగర్ మండలంలోని మల్లూరు తండాలో లబ్ధిదారులు తన మాటల్లో ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నాడు ఆయన మాట్లాడుతూజుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు గారి ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని అన్నారు. పదేళ్లుగా ఎదురు చూసినా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు రాలేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు రావడంతో. జుక్కల్ ని యోజకవర్గ ప్రజల ఆనందానికి అవధులు లేవుపేదల బతుకుల్లో నింపుతున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ,ఎమ్మెల్యేతోట లక్ష్మీ కాంతారావుకి మండలఏలే మల్లికార్జున్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## భూ భారతి పై అవగాహన సదస్సు

**నిజంసాగర్ జూన్ 5 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజేపల్లి గ్రామపంచాయతీలో గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి - భూమి హక్కుల రికార్డు -2025 (ఆర్.ఓ.ఆర్. చట్టం - 2025) అనుసంధానంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు భూమి హక్కుల గురించి అవగాహన కల్పించి, భూ రికార్డుల సమగ్రతను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. భూ సమస్యలు నివారణకు, భవిష్యత్తులో భూ హక్కులపై ఉన్న అనిశ్చితిని తొలగించేందుకు ఇది ఒక కీలకమైన అడుగు అని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, తాసిల్దార్ వ్యవసాయ అధికారులు రైతులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుతో భూ సమస్యలు పరిగతన పరిష్కారం



**నాగిరెడ్డిపేట్,జూన్ 5 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 17 వరకు మండలంలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తే భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,రైతుల పట్ల భూ భారతి వరం లాంటిదని,రైతులకు ఉన్నటువంటి అన్ని సమస్యలు పరిష్కారం చేయడమే భూభారతి రెవెన్యూ సదస్సు లక్ష్యమని నాగిరెడ్డిపేట్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.గురువారం మండలంలోని బొల్లారం, మాసానిపల్లి గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసి రైతుల నుండి వివిధ రకాల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన భూభారతి కార్యక్రమం ద్వారా గత కొంతకాలంగా అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి అపరిష్కృత సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందన్నారు.రెవెన్యూ సదస్సులో ప్రతి ఒక్క రైతుకు ఏ సమస్య ఉన్న దరఖాస్తు ఇస్తే అట్టి దరఖాస్తుకు రసీదు ఇచ్చి ఎంత పెద్ద సమస్య ఉన్న పరిశీలించి జిల్లా అధికారుల ఆదేశానుసారంతో పరిష్కారం చేస్తామన్నారు.ప్రతి రైతు జూన్ 3 నుండి 17 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులో తమ యొక్క సమస్యలను దరఖాస్తు ద్వారా సమర్పించాలని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. బొల్లారం,మాసానిపల్లి గ్రామాల్లో కలిపి సుమారు 139 దరఖాస్తులు వచ్చాయన్నారు.రెండు గ్రామాల్లో రైతులు ఇచ్చినటువంటి భూ సమస్యల దరఖాస్తులను తాసిల్దార్ స్వీకరించి వెంటనే పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇచ్చారు.జూన్ 3 నుండి జూన్ 17 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో తేదీల వారీగా నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సును ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రాజేశ్వర్,ఆర్ఐ మహమ్మద్, జూనియర్ అసిస్టెంట్ రవి,కార్యదర్శిలు సుభాష్ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకై షీటీం

- షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల
- ఉపాధి హామీ కూలీలకు అవగాహన




**గంభీరావుపేట జూన్ 5 (జనంసాక్షి):** మహిళల రక్షణకై షీ టీం పనిచేస్తున్నట్లు షీటీం ఏఎస్ఐ ప్రమీల అన్నారు. గురువారము రాజన్న సిరిసిల్లజిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. క్రైమ్ పై షీటీం సిబ్బంది మహిళలకు అవగాహన కల్పించారు సమాజంలోని మహిళలు గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.భారతీయ యువత ఏ రకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. మహిళలు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉన్న పక్షంలో తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను తక్షణం పరిష్కరిస్తామన్నారు. వాట్సప్ గ్రూపుల ద్వారా వచ్చే వాటికి చాటింగ్ చేయకూడదని అదేవిధంగా తమకు సంబంధించిన ఫోటోలు ఎవరికి షేర్ చేయవద్దని వివరించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసి కూడా వేధింపులకు గురి చేస్తారని అలాంటివారిని నమ్మవద్దని అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పై మహిళలు అప్రమత్తంగా సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఫోన్ కాల్స్ వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ తదితర వాటి నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ గాని మెసేజ్‌లు వచ్చిన తక్షణము ఈ నెంబర్ కు 87126-56425 షీ టీంకు సమాచారము ఒకవేళ ఫోన్ చేయకుండా ఉండే పక్షంలో వాట్సాప్ ద్వారా సమాచారం అందిస్తే తక్షణము వారిపై చర్యలు తీసుకుంటామని అనంతరం మండల పరిధిలోని నాగంపేట, దమ్మన్నపేట గ్రామాలలోని మహిళలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ బీరయ్య, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట నరసయ్యలతోపాటు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం

- కృష్ణవేణి వికాస్ చేయూత
- రూ.20వేలు అందజేసిన కళాశాల చైర్మన్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు. కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల. ఇటీవల విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థి రాచపల్లి మోక్షిత్ 2835వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో పైచదువుల నిమిత్తం పేదరికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపల్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ... జేఈఈ అడ్వాన్స్ విద్యా రత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత అందించడం అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. టాపర్లు పేదరికం అనే ఇబ్బందితో పైచదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు అనే ఉద్దేశ్యంతో సహాయం చేశామని తెలిపారు. చివరి శ్వాస వరకు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల రూపంలో ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏం.వెంకన్న, లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ



**గంభీరావుపేట.జూన్5(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను జిల్లా ఏవో సందీప్, గంభీరావుపేటఏ వో సలావుద్దీన్ , తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా రైతులకు అందుబాటులో ఉన్న విత్త నాలు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, లైసె న్సులను తనిఖీ చేశారు. రైతులకు న్యాయమైన గుర్తింపు పొందిన కంపె నీ విత్తనాలు మాత్రమే అమ్మాలని నక్లీ విత్తనాలు అమ్మితే పిడిఎఫ్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ వో సందీప్,ఎస్సై ప్రేమానందం, ఏవో అల్లావుద్దీన్ఉన్నారు.

## కోర్టులో పర్యావరణ ర్యాలీ




**గోదావరిఖని, జూన్ 5 (జనంసాక్షి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో గురువారం పర్యా వరణ ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీ ని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్.టీ.శ్రీనివాస రావు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని ,ఈ మేరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు .ఇక్కడ 2వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ,కోర్ట్ పాల నాధికారి శ్రీనివాస రాజు,సూపరింటెండెంట్ శ్రీధర్,న్యాయవాదులు గుజ్జేటి సత్యనారాయణ ,పసుల రాము ,లావణ్య పాల్గొన్నారు.

## ఊటుపెల్లి గ్రామంలో ముందస్తు బడిబాట




**కథలాపూర్, జూన్-5,(జనంసాక్షి):** కథలాపూర్ మండలలో ని ఊటుపెల్లి గ్రామంలో ముందస్తు బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.విద్యార్థుల నమోదు పెంచేందుకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్ మరియు ఎం.పీ.పీ.స్ ప్రధానోపాధ్యాయుడు మామిడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు గవర్నమెంట్ స్కూల్ గురించి వివరించడం జరిగింది నూతనంగా విద్యార్థులను చేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్, రాజయ్య, గుండేటి రవి,అంబటి రవి. , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వర్గ రథం ప్రారంభం



**బోధన్, జూన్ 5 (జనంసాక్షి) :** బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 25 లక్షలతో కొనుగోలు చేసిన స్వర్గ రథం గురువారం నుండి అందు బాటులో ఉంటుందని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలోని అన్ని కులాలు, మతాల వారికి సౌకర్యంగా ఉండేందుకు ఈ స్వర్గ రథంను కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియో గించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జయ నాగన్న, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వంజరి నాగేష్, సిర్ప సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కాలేజ్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం



**గంభీరావుపేట జూన్ 5 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ అధ్యాపకులు సుచరణ్ , ఎన్ఎస్ఎస్ పివో పాక ధర్మపురి ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణంలో పలు మొక్కలు నాటారు కళాశాల ఆవరణ ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత కాబట్టి మన పరిసరాల్లో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, ప్లాస్టిక్ నిర్మూలనకు పాటుపడదామని తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పాటు చేసుకుంటామని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు ఆంజనేయులు, శ్రావణ్, మనోహర్, మహేష్, దీపిక భార్గవి, కృష్ణ ప్రసాద్ అధ్యపకేతుల బృందం శ్రీనివాసు, సత్యం, శంకరయ్య, సత్యానందం, జహంగీర్, హసిఫా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**బోధన్, జూన్ 5 (జనంసాక్షి) :** బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో గురువారం విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి గ్రామానికి చెందిన జిలకర కాశీరంకు చెందిన ఆవు మేత మేస్తూ గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తీగకు తగిలి విద్యుత్ షాక్ కు గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు గ్రామానికి చెందిన మాజీ సహకార సంఘం చైర్మన్ పురేటి గంగాధర్, పల్లెన్నతో పాటు విద్యుత్ అధికారులు సంఘటన స్థలం చేరుకొని బాధి త రైతుకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.


# పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచిన ఆన్లైన్ చేయలే

- ఆ పోలీస్ స్టేషన్లో దాడి జరిగిన సివిల్ పంచాయితే
- రాజకీయ పలుకుబడి ఉంటేనే ఆ పోలీస్ స్టేషన్లో పనులు
- వెలుగులోకి వచ్చింది ఒకటే, రానివి ఎన్నో

**కామారెడ్డి జిల్లా జూన్ 5 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన్లో వ్యక్తులపై దాడులు జరిగిన అవి సివిల్ పంచాయతీ అంటూ కామారెడ్డి జిల్లాలో కనిపించని ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. పోలీస్ స్టేషన్కు వెళితే రాజకీయ పరపతి లేదా డబ్బు ఉంటేనే అక్కడ న్యాయం జరుగుతుందని ప్రజలు చర్చించుకుం టున్నారు. కామారెడ్డి జిల్లాలోని బిబిపేట పోలీస్ స్టేషన్ లో ఈనెల మూడున తనపై దాడి జరిగిందని తనకు గాయాలయ్యాయని 100 కు డయల్ చేయగా బిబిపేట పోలీసులు వచ్చి తనకు అయిన గాయాల ఫోటోలు తీసుకున్నారని, అదే రోజు బిబిపేట పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని,ఐనా తను చేసిన పిర్యాదును ఈనెల 5 వరకు కూడా ఆన్లైన్ చేయలేదని బాధితు రాలు పేర్కొంటున్నారు. మండలంలోని జనగామ గ్రామానికి చెందిన డాకూరి సుజాత మోహన్ లకు తమ ఇంటి వెనకాల వృధా నీరు పోవడానికి 1992 లో అదే గ్రామానికి చెందిన మద్దూరి కృష్ణారెడ్డి అనే వ్యక్తి వద్ద గజం వెడల్పుతో 65 గజాల పొడవు స్థలాన్ని కొనుగోలు చేశారు. అప్పటినుండి తన ఇంటి నుండి వృధా నీరుతో పాటు వర్షపు నీరు సైతం ఆ డ్రైనేజిద్వారానే బయటకు వెళుతూ ఉండేదని ఈమధ్య డాకూరి శ్రీనివాస్,ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతరాజు అనే వ్యక్తులు అట్టి మోరి స్థలాన్ని కబ్జా చేసి నీరు పోకుండా చేసి తమకు ఇబ్బంది కలిగించడంతో ఇదేమిటని ప్రశ్నిస్తే డాకూరి శ్రీనివాస్, డాకూరి అమ్రేష్, డాకూరి సత్తవ్వ, డాకూరి నర్సవ్వలు లు మా భార్యాభర్తలపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రెండు రోజులు గడిచిన ఆన్లైన్ చేయకపోవడంతో తన భర్త మోహన్ బుధవారం రోజున బీబిపేట్ ఎస్ఐ ని కలవగా ఇది సివిల్ పంచాయతీ కోర్టులో చూసుకోండి అన్నాడని పేర్కొన్నారు. తిరిగి గురువారం ఆన్లైన్ రిసిప్ట్ కోసం వెళితే ఇప్పటివరకు ఆన్లైన్ చేయలేదని పోలీస్ స్టేషన్లో పోలీసులు తెలపడంతో వెంటనే 100 నెంబర్కు ఫోన్ చేయగా రిసీవ్డ్ కాపీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి తనకు న్యాయం చేయాలని మోహన్ కోరుతున్నారు.

## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో

- నాలుగు గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం




**హుజూరాబాద్, జూన్ 5 (జనంసాక్షి) :** హుజూరాబాద్ మండలం సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుల గ్రామాల్లో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర్ కంటి ఆస్పత్రి నేతృత్వంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరాలలో సుమారు 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 175 మందికి కంటి చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరిని ప్రత్యేక బస్సులలో హైదరాబాద్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సేవ దుక్పందంలో భాగంగా గ్రామాల్లో కంటి ఆపరేషన్ చేయించుకోలేని నిరుపేదలకు శంకర్ కంటి ఆస్పత్రి సహకారంతో కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు చేయించుకునే వారికి ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికై పూర్వ విద్యార్థుల సహాయం



**నిజం సాగర్ జూన్ 5 (జనంసాక్షి):** మహ్మద్ నగర్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2011-12వ బ్యాచ్ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కోసం పది వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. పాఠశాల అభివృద్ధికై తమ వంతు సాయంగా విరాళాన్ని అందజేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి అమర్ సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మధు సుధన్ రాజు, ఉపాధ్యాయులు బోజేందర్, అనిల్ మరియు పూర్వ విద్యార్థులు భాను, మౌనిక, సౌందర్య పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కలిసిన వొడితల ప్రణవ్



**హుజూరాబాద్, జూన్ 5 (జనంసాక్షి) :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును గురువారం ఆయన నివాసంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్కు పార్టీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు. హుజురాబాద్లో ప్రణవ్ మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని కొనియాడారు. ఇలాగే ముందుకు సాగుతూ ప్రజల ఆదరణను పొందుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి సీట్లు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోఠి, యూత్ కాంగ్రెస్ నాయకులు రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, అజయ్, ప్రణయ్, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట్,జూన్ 5 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి మొక్కలు నాటారు.అనంతరం గ్రామంలో చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరితన పూర్తి చేయాలని పనులు ఎలాంటి ఆలస్యం వహించకూడదని తెలిపారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ప్రతి ఒక్క ఎంతోమందికి ఆక్సిజన్ అందించి కాపాడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## ఒకేసారి మూడు నెలలరేషన్ బియ్యం పంపిణీ

- నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**గంభీరావుపేట, జూన్ 5 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ప్ర ధానమంత్రి మోడీఆదేశాల మేర కు భారతదేశ ప్రభుత్వం వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా 3 నెలలకు సరిపడా బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఈ నెల మొత్తం అనగా జూన్ 1 నుండి 30 వరకు ఇవ్వాలని నిర్ణ యించిందని అందులో భాగంగా గురువారం రోజు బిజెపి నాయ కులు రేషన్ దుకాణాలను పరిశీలించారు. తర్వాత నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు మండల అధ్యక్షుడు కోడ రమేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక్కో సభ్యునికి ఇచ్చేటు వంటి 6 కిలోల బియ్యంలో 5 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని కేవలం 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ విష యాన్ని రేషన్ డీలర్ వారు ఖచ్చితంగా ప్రజలకు తెలియచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ప్రతి రేషన్ షాపులో పూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడుతో పాటు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి ఆర్డీవో వెంకటేశ్వర్లు

**గంభీరావుపేట జూన్ 5 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని గురువారం రోజు రెవిన్యూ సదస్సులో భాగంగా మండల కేంద్రంలోని గోరంటాల, లింగన్నపేట గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు, సదస్సు నుండి రైతుల నుండి 83 దరఖాస్తులు వచ్చాయని ఇందులో ముఖ్యఅతిథిగా ఆర్డీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు, ఎమ్మార్వో రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గువేసిన నాయకులు



**ఎడపల్లి, జూన్ 5 (జనంసాక్షి) :** మేడిపల్లి మండల కేంద్రంలో ఇందిర మ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్లకు గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ముగ్గు వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బంజ కామప్ప మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి ప్రజల కలను సాకారం చేసేందుకు ఇందిర మ్మ ఇళ్ల పథకంను ప్రారంభించడంతో పాటు లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో వర్గాల ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరగడం తోపాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయని స్తుందన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు మరింత ముందుకు సాగుతున్నాయని బంజ కామప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బర్దిపూర్ అశోక్, రవీందర్ రెడ్డి, కంచరి శ్రీనివాస్, లబ్ధిదారులు ఉన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని

- మొక్కలు నాటిన బోధన్ సబ్ కలెక్టర్



**బోధన్, జూన్ 5 (జనంసాక్షి) :** బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలను అధికంగా నాటడం ద్వారా పర్యావరణం సమతుల్యం ఏర్పడుతుందన్నారు. ప్రతిరోజు వివిధ కాలుష్యాల వల్ల ప్రజల జీవన పరిణామం క్రమక్రమంగా తగ్గుతుందని అందువల్ల కాలుష్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ విషయాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, సబ్ కలెక్టర్ సిసి వినోద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు

**ఎడపల్లి, జూన్ 5 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రవేశపెట్టిన రెవెన్యూ సంస్థలను సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సదస్సులలో రైతుల అన్నిరకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా రెవెన్యూ సదస్సులలో అందిం చే సమస్యలకు ఎలాంటి రుసుము తీసుకోవడం జరగదని అందువల్ల రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ అనుష, ఆర్ఐ ప్రకాష్, బ్రాహ్మణపల్లి గ్రామస్తులు నాగేశ్వర్ రావు, ఒడ్డేన్న, రాజిరెడ్డి, సాయరెడ్డితో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి,జూన్ 05(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఇందిరా మహిళా శక్తి గ్రూపుకి కేటాయించిన క్యాంటిన్ ను స్థానిక నాయకులతో, ఆసుపత్రి వైద్యులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆసుపత్రి కి వచ్చి వెళ్లే ప్రజల కోసం, రోగుల కోసం ప్రభుత్వ ప్రోత్సహంతోని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటిన్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మహిళలకు జీవనోపాధి కల్పించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందనీ. మహిళా గ్రూపుల ద్వారా మహిళలకు సేవా చేసే అవకాశం రావడం చాలా గర్వకారణం అందరి సహకారంతో ఈ మహిళా క్యాంటిన్ ముందు ముందు కూడా మంచి పురోగతి సాధించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పు రాజు, బొంకురి అవినాష్, జెడల సురేందర్, దొడ్డుపల్లి జెగదీష్,ఆసుపత్రి జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్,డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం - ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శనరావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు పై అన్న కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో, ఇందిరమ్మ మోడల్ ఇంటి వద్ద కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శనరావు మాట్లాడుతూ కాలుష్య నివారణకు మార్గం ఒకటేనని అదే మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. ప్రతి మొక్క పెద్ద చెట్టుగా ఎదిగేందుకు దానికి నీరు పోసి కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి దానిని విధిగా సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యమని దివ్యదర్శనరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల

# తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

**బడిబాట కార్యక్రమం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,జూన్ 05(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు, 361 ప్రాథమిక పాఠశాలలో, 83 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 104 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పరిధిలో విద్యా అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.బడి బాట కార్యక్రమం ద్వారా జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వ పరిధిలో నడిచే వివిధ రకాల విద్యా సంస్థల్లో పిల్లలను జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 2099 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని కలెక్టర్ గుర్తు చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 10,186 మంది నిరక్షరాస్యులను ఉల్లాస్ కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ చేసి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.3 నుంచి 14 సంవత్సరాలు వరకు వయసు ఉన్నవారు తప్పనిసరిగా పాఠశాలల్లో అడ్మిషన్ తీసు కోవాలని, ఆరోగ్య కారణాల వల్ల తీసుకోలేని పక్షంలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాయించాలని అన్నారు. 15 సంవత్సరాల వయసు ఉన్న వారిచే ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వం ఇటీవల ఖాళీలను సైతం భర్తీ చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అవసరమైన మౌలిక వస్తువులు కల్పించామని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు.స్వశక్తి సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బడిబాట గురించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 12 న జరిగే సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గత సంవత్సరం హాజర శాతం అధికంగా ఉన్న విద్యార్థుల, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ను పాఠశాల ప్రారంభం సందర్భంగా సన్మానించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా ముందు రోజే తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జెడ్ పి సి ఓ. నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జి సి డి వో కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈద్గా పార్థన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి,జూన్ 05(జనంసాక్షి) :** ఈనెల 7వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా చందపల్లి రోడ్ లో గల ఈద్గా ప్రార్థన స్థలం వద్ద శానిటేషన్ పనులను పరిశీలించిన పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఈద్గా వద్ద శానిటేషన్, షామియన,త్రాగునీరు ఇతరత్రా అన్ని ఏర్పాట్లు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు మతసామరస్యంతో చక్కటి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ముస్లిం సోదరి సోదరమణులకు ముందస్తుగా బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం









**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :** గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనం వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అన్నయ్య గౌడ్ అభిమానులు హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుర్ర బాబుగౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా అంచలంచెలుగా ఎదిగిన అన్నయ్య గౌడ్ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని కొనియాడారు. అన్నయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి వైద్య ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన రక్తం నిరుపేదలకు అత్యవసర సమయంలో అందజేయడం జరుగుతుందని సామాజిక సేవే వైకె ఫౌండేషన్ లక్ష్యమని బుర్ర బాబుగౌడ్ స్పష్టం చేశారు. కరీంనగర్ లో కూడా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంగని శ్రీనివాస్ మాట్లాడుతూ అంతటి అన్నయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్నయ్య గౌడ్ రాజకీయ రంగంలో మరింత ఎదగాలని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకె ఫౌండేషన్ సభ్యులు రాకేష్ యశ్వంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, దున్నపోతుల రాజయ్య, న్యాతరి దేవేందర్, అంతటి సాగర్, అభినవ్ గౌడ్, అంతటి లక్ష్మణ్, మోబిన్, రఫిక్, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లను అందజేశారు.

# మట్టి నమూనాలను తీసుకెళ్లిన వ్యవసాయ అధికారులు

జనం సాక్షి (తాడ్వాయి) :
తాడ్వాయి మండలంలోని కరడ్ పల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామంలోని రైతుల పంట పొలాలలో సోయాబీన్ వేసే రైతు పొలాలలోని మట్టి నమూనాలను వ్యవసాయ అధికారుల సేకరించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయం పథకం లో బాగంగా తడ్వాయి మండలంలోని కరడపల్లి గ్రామంలో సోయాబీన్ పంట వెసే 125 రైతు లను ఎంపిక చేసి వారి పొలాల నుండి మట్టి నమూనాలు సేకరించి నిజామాబాద్ లోని భూసారా పరీక్ష కేంద్రానికీ పంపించడం జరుగుచున్నది ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ కుమార్,మండల



వ్యవసాయ అధికారి నరసింహులు మరియు రైతులు సూర్యకాంత్ రెడ్డి,బాల చంద్రం, సాయిరెడ్డి ,మోహన్ రెడ్డి,రాజేశ్వర్ రావు తధితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

**జనం సాక్షి (తాడ్వాయి)**



తాడ్వాయి మండలంలోని కన్ కల్ గ్రామంలో బుధవారం రోజున మనస్తవం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తాడ్వాయి ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదురాలు ఉడుదుల పోషవ్వ భర్త సాయిలుఎనారాయణ కన్ కల్ గ్రామ నివాసురాలైన పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చారు కదా తన భర్త కుడుదుల సాయిలు తండ్రి కాశయ్య వయసు 57 సంవత్సరములు కులము మాల నివాసము కనకల్ గ్రామము నివాసుడైన ఇతను ఫిర్యాదురాలు యొక్క ఆరోగ్యం బాగాలేనిందున మరియు ఫిర్యాది కుదుల పోషవా గారికి పక్షవాతము వచ్చినందున మరియు నేను ఎన్ని సంవత్సరములు సేవ చేయాలి నీతో అని భార్యతో బాధపడుతూ మనస్థాపానికి గురి అయ్యి నిన్నటి రోజు నీకు మందులు తెస్తానని ఇంటిలో చెప్పి లింగంపేట్ వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగిన రానందున ఫిర్యాదు యొక్క కొడుకు మరియు బంధువుల సహకారంతో ఈరోజు ఉదయం ఐదున్నర గంటల సమయంలో ఫిర్యాదు యొక్క బావ కుడుదులయ్య గారి పొలంలోని మామిడి చెట్టుకి ఉరి వేసుకొని చనిపోయినాడు అని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎమ్మెల్యే సత్యనారాయణకి విన్నపం

◆ **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి**

**శంకరపట్నం జూన్ 05 (జనంసాక్షి):**



కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజాకవర్గం శంకరపట్నం మండలంలో అత్యధికంగా ఎస్సీ సామాజిక వర్గ జనాభాఎక్కువగా ఉందని, ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ సామాజిక వర్గానికి మండల అధ్యక్ష పదవి దక్కలేదని, ఈ మండలంలో ఎస్సీ సామాజిక వర్గ అధ్యక్షున్ని నియామకం చేయాలని మండలంలోని ముత్తారంకి చెంధిన కాంగ్రెస్ నాయకుడు అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు కనుకం విద్యాసాగర్ మానకొండూరు శాసన సభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణను కొరారు.తిమ్మాపూర్ గన్నేరువరం ఇల్లంతకుంట మండలాలలో అన్ని సామాజిక వర్గాల వారికి ప్రాదాన్యతను కల్పించారాని, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, కుల సంఘాలు అంబేద్కర్ సంఘాలు ఏకమై ఈ.మండల అధ్యక్ష పదవిని ఎస్సీలకు కేటాయించేలా ఎమ్మెల్యేని కొరాలనీ విజ్ఞప్తి చేసారు.




# దుంద్ర పల్లి లో ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పుట్టినరోజు వేడుకలు

**బోయిన్ పల్లి జూన్ 05 (జనం సాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం దుంద్ర పల్లి గ్రామంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం డి బాబు ఆధ్వర్యంలో గురువారం రోజున కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య మాట్లాడుతూ ప్రజలతో మమేకమవుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నారని ఇలానే నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు ఎమ్మెల్యే వెంట ఉంటారని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగం పెద్ద అంజయ్య, అనంత రెడ్డి పెద్ది, ఆంజనేయులు, నిమ్మల సాగర్, కోడం రాములు, బచ్చు సత్యనారాయణ, మల్లీశ్వరి, సుమతి, గ్రామస్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడిపల్లి సత్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా మైనార్టీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి




**బోధన్, జూన్ 5 ( జనంసాక్షి ) :**

బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బోధన్ పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఏఐఎంఐఎం పార్టీ నాయకులు గురువారం బోధన్ ఏసీపి శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ మాట్లాడుతూ, ఏఐఎంఐఎం పార్టీ అధిష్టానం బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, పట్టణంలో పండుగ సందర్భంగా వ్యాపారస్తులకు సమయపాలన నిబంధనలు విధించకుండా పండుగ సందర్భంగా ఐదు రోజులు సమయం పొడిగించాలని కోరారు. పట్టణంలో నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో కూడా నిబంధనలంటూ వాహనదారులకు ఇబ్బందులు పెడుతున్నారని అలా కాకుండా అందరికీ ఇబ్బందులు కలగకుండా మద్యం సేవించని వారికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి హైమద్విన్ మోసిన్, హాజీ బిల్డర్, అఖిల్ ఫారుకి, వలియోద్దీన్, అత్తర్ సమీర్ ఉమర్ సలాం చావుస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

○ **మొక్కల ద్వారా ప్రాణ వాయువు లభిస్తుంది..**

○ **మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్**

**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :**

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని,తద్వారా మానవాళికి ప్రాణవాయువు లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం ర్యాలీ లో ప్లాకార్డ్స్,ద్వారా నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా బస్టాండ్ పెద్ద చెరువు కట్ట నుండి భారీ ర్యాలీ కొనసాగింది. అనంతరం స్థానిక బస్టాండ్, చెరువు కట్ట వద్ద 200 ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ మాట్లాడుతూ స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ విధిగా తమ గృహాల కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని చెట్ల ద్వారా ప్రాణవాయువు లభిస్తుందని వాతావరణం లో చక్కటి మార్పులు సైతం ఏర్పడతాయని పేర్కొన్నారు. మొక్కలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటాలని, నాటిన మొక్కను సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్,మెప్మా కోఆర్డినేటర్ స్వరూప,వార్డు ఆఫీసర్లు,ఆర్పీలు,మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.



# పాడి రైతు కూతురు పెళ్లికి పుస్తెమెట్టెలు అందజేత

శంకరపట్నం జూన్5 (జనంసాక్షి):
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని అరకండ్ల గ్రామానికి చెందిన పాడి రైతు చెర్ల కొమురయ్య కూతురు వివాహానికి ఎస్,ఆర్.కె డైరీ ఆర్ఎం సతీష్ రెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఎస్.ఆర్.కె డైరీ ఆధ్వర్యంలో డైరీలోని పాడి రైతుల అభివృద్ధిలో భాగంగా వారి ఆడబిడ్డల వివాహానికి పుస్తెమట్టెలు, రైతు కుటుంబంలో 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా రూ.5016, పాడి రైతు బీమా, సబ్సిడీపై గడ్డి విత్తనాలు, పాడి గేదెలు అందిస్తున్నామని తెలియజేసారు. ఇప్పటివరకు డైరీలోని పాడి రైతులకు రూ. 20 వేలు విలువ గలిగిన పుస్తె మట్టెలను కోరపల్లి, చొప్పదండి, సిద్దిపేట డైరీల ప్రాంతాలలోని 69 మంది పాడి రైతులకు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ సీఈవో రాజేందర్ రావు, జిఎం రమేష్ రెడ్డి, జమ్మికుంట మేనేజర్ పి. విష్ణువర్ధన్ రెడ్డి, రూట్ సూపర్వైజర్ తూముల సంతోష్, ఆదర్శ్, పాడి రైతులు పాల్గొన్నారు.



# శివుడి అనుగ్రహం ద్వారా మార్కండేయుడు చిరంజీవి అయ్యాడు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 5 (జనంసాక్షి)** శివుడి అనుగ్రహం ద్వారా మార్కండేయుడు చిరంజీవి అయ్యాడని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు.శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి యంత్ర-మూర్తి ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని మాట్లాడారు. భక్త మార్కండేయ స్వామి యంత్ర-మూర్తి ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.శివుడి అనుగ్రహం ద్వారా మార్కండేయుడు చిరంజీవి అయ్యాడని అన్నారు.శివుని శక్తి మరియు భక్తుడి భక్తిని ప్రదర్శిస్తుందని, భగవంతునిపై నమ్మకం ఉంటే, ఎవరూ మరణం నుండి భయపడాల్సిన అవసరం లేదన్నారు.నేను ముస్లిం ఐనా మార్కండే యుడు నాతో సేవ చేయించు కుంటున్నాడని, నేను సేవా చేస్తున్నాను ఈ దేవునికి లేని ఆసమానతలు మామూలు భక్తులము మనకెందుకు అసమానతలు అన్నారు.అందరు కలిసిమెలిసి ఉండి మన సంఘాన్ని మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం. అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కండేయ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వానాకాలం సీజన్ కు రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కారదర్శి చెల్పూరి రాము..

**జమ్మికుంట, జూన్ 5 (జనం సాక్షి):** రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. గురువారం ఇల్లంద కుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు పడటంతో వానాకాలం పంటలు వేయడం ప్రారంభమైందని ,రైతులకు పెట్టుబడి కి డబ్బులు ఇప్పుడు అవసరం కాబట్టి తక్షణం రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదని అన్నారు. అలాగే ఎకరం భూమికి రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రూ.6000లకు తగ్గించిందని అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మంది కి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారన్నారు. ఆ తర్వాత చెల్లింపు లు చేయలేదని అన్నారు. 2025 26 సంవత్సరా నికి వానకాలం సీజన్ ప్రారంభంమౌతున్నదని, ఈ వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలని అప్పుడే రైతులు తమ పంటలకు విత్తనాలు, ఎరువులు, కొనుగోలు చేస్తారని



అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**చొప్పదండి, జూన్ 5( జనంసాక్షి ):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు .మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం చేసి కరీంనగర్ ఆయుష్ రక్తనిధికి అందించారు. ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగన్న, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్, పత్తిపాక నరేశ్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్లెం రవీందర్ రెడ్డి, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, కొత్తూరు అజయ్, ఒరుగుల శేఖర్, సముద్రాల మల్లేశం, కనుమల్ల రాజశేఖర్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, బత్తిని తిరుపతి, కళ్యాణం శ్రీనివాస్, వలిఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ముస్తాబాద్ జూన్ 5 (జనంసాక్షి):** పర్యావరణం అనేది మన చుట్టూ ఉన్న సహజ వాతావరణం. ఇందులో గాలి, నీరు, భూమి, వృక్షజాతులు, జంతుజాలం, మానవులు భాగమై ఉన్నాయి. పర్యావరణం మన జీవనానికి ఆధారం.ప్రతి జీవికి అవసరమైన వనరులను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 5 ను అంతర్జాతీయంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటారు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలు తమ పౌరులకు పర్యావరణం గురించి అవగాహన కల్పించడానికి కార్యక్రమాలను నిర్వహిస్తాయి. ఈసారి రిపబ్లిక్ ఆఫ్ కొరియా ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం ప్రపంచ పరిశీలనకు ఆతిథ్యం ఇచ్చింది. కొరియాకు ఆతిథ్యం ఇవ్వడం ఇది రెండవసారి, దీనికి ముందు 1997 లో దీనికి ఆతిథ్యం లభించింది.ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దాం అనే థీమ్‌తో వేడుకలు.ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈసారి థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయిద్దాం అని నిర్ణయించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో జీవరాశికి కలిగే హానిపై అవగాహన కల్పిస్తున్నారు. వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన సమాచారం ప్రకారం, ప్లాస్టిక్ కాలుష్యం భూమిపై ప్రాణాంతక ప్రభావాలకు దారితీస్తుంది, వాతావరణ మార్పుల సంక్షోభం, ప్రకృతి, భూమి, జీవవైవిధ్యం కోల్పోవడం, కాలుష్యం, వ్యర్థాల సంక్షోభం వంటివి. ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు జల పర్యావరణ వ్యవస్థల్లోకి ప్రవేశిస్తున్నాయని అంచనా వేశారు.వ్యవసాయ ఉత్పత్తులలో ప్లాస్టిక్ వాడకం వల్ల మురుగునీరు, పల్లపు ప్రాంతాల నుంచి మైక్రోప్లాస్టిక్‌లు నేలలో పేరుకుపోతాయి. ప్లాస్టిక్ కాలుష్యం వార్షిక సామాజిక, పర్యావరణ వ్యయం యు ఎస్ ఎస్ 300 బిలియన్ల నుంచి యు ఎస్ ఎస్ 600 బిలియన్ల మధ్య ఉంటుంది. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని దేశాలు సముద్ర పర్యావరణంతో సహా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రపంచ ఒప్పందాన్ని సాధించే దిశగా పురోగతి సాధిస్తున్న సమయంలో జరుపుకుంటున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 1973 సంవత్సరంలో ప్రారంభమైంది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం . యు ఎన్ జి ఏ. 1972 జూన్ 5న మానవ పర్యావరణంపై జరిగిన స్టాక్‌హోమ్ సమావేశంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటి నుంచి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటున్నారు. మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని 1973లో ఓన్లీ వన్ ఎర్త్ అనే ఇతివృత్తంతో జరుపుకున్నారు. పర్యావరణ రక్షణ కోసం.వనరుల సంరక్షణ: నీరు, గాలి, నేల వంటి సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం మరియు వృథా చేయకుండా జాగ్రత్త వహించడం.కాలుష్య నియంత్రణ: గాలి, నీరు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవడం, ఉదాహరణకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం. వృక్షసంపద పెంపొందించడం:చెట్లు నాటడం ద్వారా ఆక్సిజన్ స్థాయిలను పెంచడం, గ్లోబల్ వార్మింగ్‌ను. తగ్గించడం. స్థిరమైన అభివృద్ధి: పర్యావరణానికి హాని కలగకుండా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సమతుల్యం చేయడం.ప్రస్తుతం, కాలుష్యం, అటవీ నిర్మూలన, వాతావరణ మార్పులు వంటి సమస్యలు పర్యావరణాన్ని ప్రభావితం




చేస్తున్నాయి. ఈ 2015లో మొదలైన హరితహారంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20068, 13 కోట్లు మొక్కలు నాటారు. పచ్చదనం పేరుతో తెలంగాణ రాష్ట్రంలో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు ఈసమస్యలను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# బుడిగజంగాల కాలనీ సందర్శించిన ప్రణవ్

- గతానికి భిన్నంగా కాలనీల అభివృద్ధి
- ఏళ్ళుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పనులకు ఒక్కొక్కటిగా మోక్షం
- సమగ్ర ప్రణాళికతో పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**హుజురాబాద్, జూన్ 5 (జనంసాక్షి) :** హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,అధికారులతో మాట్లాడి సమగ్ర ప్రణాళిక,కార్యాచరణ రూపొందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని బుడిగ జంగాల కాలనీని ఆయన సందర్శించారు.కాలనీ సమస్యల పట్ల గతంలో కాలనీవాసులు వినతులు ఇవ్వగా ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్న ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కొన్ని ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నమని,రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు, హనుమాన్ దేవస్థాన చైర్మెన్,డైరెక్టర్లు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సెల్,సేవాదళ్,నాయకులు పాల్గొన్నారు.



**ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రణవ్ :** వరంగల్-కరీంనగర్ రహదారిలోని తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు ప్రణవ్.ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు.రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ అవార్డుకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి



**నాగిరెడ్డిపేట్,జూన్ 5 జనంసాక్షి** మండలంలోని గోపాల్పేట్ తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థి బత్తుల శ్రీరామ్ 9వ తరగతి చదువుతున్నారు.బత్తుల శ్రీరామ్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ అవార్డుకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 2024లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ పరీక్షలు విద్యార్థి బత్తుల శ్రీరామ్ నిలిచాడని మరియు రాబోయే ఐదు సంవత్సరాలకు 12000 అందుకుంటాడని తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట మండలం గోపాల్పేట్ తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను బత్తుల శ్రీరామ్ తల్లిదండ్రులు అభినందించారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు



**వీణవంక జూన్ 5 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో భూలక్ష్మి,మహాలక్ష్మి, బొడ్రాయి,పోచమ్మ తల్లి నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సాహాలకు ముఖ్య అతిథులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు బొంతుపల్లి గ్రామని కి గురువారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ తల్లి,దేవతలకు ప్రత్యేక పూజలు వేద పండితుల మధ్య నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ దేవతల ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రణవ్ బాబు కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు వారికి బొకే శాలువాతో ఘనంగా జూనుతుల జనార్దన్ రెడ్డి, సిఎన్ రెడ్డి, గ్రామస్తులు సన్మానించారు.వారి వెంట మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్,పంజాల సతీష్,నల్ల కొండల్ రెడ్డి,మధుకర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,తోకల సంపత్ రెడ్డి,తోపాటు నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు

# బిరుదు కృష్ణ బర్త్ డే వేడుకలు



సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) : స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఘనంగా బిరుదు కృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమార్ కిషోర్,అమిరిశెట్టి తిరుపతి, ఎస్. హరికృష్ణ, బొల్లి సత్యం,ఓంకార్,సత్యం, కరాటే సతీష్, రామ్మూర్తి, రామ్మోహన్, దేవేందర్, శ్రవణ్, వెంకట్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి



**బోధన్, జూన్ 5 (జనంసాక్షి) :** బోధన్ నుండి సాలూరు వరకు నిర్మించిన హైవేపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లె రమేష్ గురువారం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందించారు. సాలూర హైవే కొత్తగా రోడ్డు వేయడం జరిగిందని కానీ ఇంతవరకు కూడా ప్రతి గ్రామానికి వెళ్లడానికి ఒక సూచిక బోర్డు గాని మరియు డివైడర్లకు రేడియం స్టిక్కర్స్ గాని లేకపోవడంతో ప్రమాదంలో జరుగుతున్నాయని అందువల్ల వెంటనే సూచిక బోర్డులను రేడియం స్టిక్కర్స్ వేయాలని కలెక్టర్ ను కోరారు.

## వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా రూ 50 వేల ఆర్థిక సహాయం అందించిన నాయకులు



**బోధన్, జూన్ 5 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం ఊట్పల్లి గ్రామానికి చెందిన రుద్రావత్ అలుక బాయికి వికలాంగుల సంక్షేమ శాఖ ద్వార కిరాణా దుకాణం ఏర్పాటు కోసం 50000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బోధన్ మండల కాంగ్రెస్ నాయకులు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉండడంతో పాటు వారి అభివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తుందన్నారు. వికలాంగుల శాఖ ద్వారా మంజూరైన ఈ రుణాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీడీవో గంగాధర్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, హున్స మాజీ ఎంపీటీసీ శివ, ఖండ్ గావ్ మాజీ సర్పంచ్ లాలు తదితరులు ఉన్నారు.

# అభిమాన నాయకుడి ఆత్మీయ పలకరింపు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 05 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గంలో పలు ఆత్మీయుల కుటుంబాలను నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి అభిమాన నాయకుడు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం రాయకూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ అనిల్ పటేల్ సోదరుడు మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి రాజేశ్వర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి , అదేవిధంగా మండలంలోని రాయకూర్ క్యాంపు గ్రామంలో సొసైటీ చైర్మన్ సంగమేశ్వర్ రావు కుమారుడు రవిబాబు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి రవిబాబు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, రాయకూర్ క్యాంపు గ్రామ సీనియర్ నాయకులు కగే%శీ%దర్ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి , పోతంగల్ మండలం చాకురే గంగాధర్ మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీబాయి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి లక్ష్మీబాయి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, కోటగిరి మండలం కొత్తపల్లి మాజీ సర్పంచ్ చాగం కృష్ణారెడ్డి తండ్రి చాగం కోటిరెడ్డి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని దశదిన కర్మకు హాజరై కోటిరెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామం సీనియర్ నాయకులు అప్పిరెడ్డి, హుమ్నాపూర్ సొసైటీ అధ్యక్షులు కనకారెడ్డి తండ్రి వెంకట్ రామ్ రెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వెంకట్ రామ్ రెడ్డి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి కామారెడ్డి జిల్లా నసురులబాద్ మండలం దుర్కి గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ మాతృమూర్తి శ్రీమతి భూమవ్వ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్ళి భూమవ్వ గారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి మోహన్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షునికి పరామర్శ

**ఎల్లారెడ్డిపేట,జూన్ 05, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షులు మజీద్ గత నెల 12వ తేదిన ప్రమాదవశాత్తు పడిపోయి కుడికాలు ఫ్రాక్చర్ కావడంతో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా టీయుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు దండి సంతోష్ కుమార్‌తో పాటు జిల్లా పాలకవర్గం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులు అందరూ బాగుండాలని కోరుకుంటు న్నామ న్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మజీద్ ప్రమాదానికి గురైన విషయం ఆలస్యంగా తెలిసినందున రావడం ఆలస్యం జరిగిందన్నారు. జర్నలి స్టులు సమాజానికి, ప్రభుత్వానికి చేసే సేవలు చాల విలువైనవి అన్నారు. జర్నలిస్ట్‌లు అందరూ ఆరోగ్యంగా ఉంటే సమాజానికి ఎంతో ఉపయోగపడుతారన్నారు. అందరికి మంచి చేసే జర్నలిస్ట్ మజీద్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షుని వెంట ఆర్గనైజింగ్ సెక్రెటరి మహేష్, కార్యవర్గ సభ్యులు కట్టెల బాబు, సీనియర్ జర్నలిస్టులు శ్రీహరి, తోట అనిల్, సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు చౌటపల్లి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డిపేట,జూన్ 05, (జనంసాక్షి):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్లపేట గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ అని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ షేక్ సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు గుండాడి విజయ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, చెన్నిబాబు, సూడిద రాజేందర్, మెండె శ్రీనివాస్ పందిర్ల శ్రీనివాస్, శ్రీపాల్‌రెడ్డి, దండు శ్రీనివాస్, అనవేని రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి



**ఎల్లారెడ్డిపేట, జూన్ 05, (జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేటలో ఆడ్మిషన్లు జరుగుచున్నవని కళాశాలలో చేరాలని గురువారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల అధ్యాపకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. రాచర్ల తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట, బండలింగంపల్లి గ్రామాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులను కలుస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేటలో చేరి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అధ్యాపకులు విద్యార్థులను కోరారు. కళాశాలలో చేరితే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత విద్య, స్కాలర్‌షిప్, స్పోకెన్ ఇంగ్లీష్‌ను కూడా అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్య భోధన చేయడం జరుగుతుందన్నారు. విశాలమైన తరగతి గదులు, విశాలమైన క్రీడ మైదానంతో పాటు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ మార్కులు సాదించడానికి అధ్యాపకులు స్పెషల్ క్లాసులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో అధ్యాపకులు వాసరవేణి పర్శారాములు, ఖ్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, జాతోతు శ్రీను, అనుముల రవిచంద్ర, గజ్జల గంగాధర్, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమిలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా తిరుమల్ నాయి

**వేములవాడ, జూన్ 5 (జనంసాక్షి):** వేములవాడ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లను గురువారం సంఘ సభ్యులు సన్మానించారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా జనగామ తిరుమల్ నాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శికి ఎన్నిక నిర్వహించగా జనగామ మల్లిఖార్జున్ విజయం సాధించినట్లు తెలిపారు. సంఘ సభ్యులు వీరిని శాలువాతో సత్కరించారు. నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతిజ్ఞ



**యైటింక్లయిన్ కాలనీ జూన్ 05 (జనంసాక్షి) :** పంచభూతాలైన గాలి, నీరు, నిప్పు, భూమి మరియు ఆకాశము మనిషి మనుగడ ఎంతో ముఖ్యమైనవనీ వాతావరణం కాలుష్యం ఎక్కువ అయితే చెట్లు పెరుగవని చెట్లు పెరగకపోతే మనకు సరైనా ఆక్సిజన్ ను పొందలేకపోతామని సకాలములో వర్షాలు కురవక నీటి కష్టాలు ఏర్పడే అవకాశం ఉంటుందని, పర్యావరణ పరిరక్షణకు సింగరేణి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా ప్రతి ఏటా తెలంగాణకు హరిత హారం అనే కార్యక్రమాన్ని ప్రతి ఏరియాలో నిర్వహిస్తు ఉద్యోగులచే లక్షలాదిగా మొక్కలు నాటించడం జరుగుతుందని, ఈ సంవత్సరం థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి మనం నివసిస్తున్న భూమిని పరిశుభ్రంగా ఉంచుకొని బావితరాలకు అందించాలని, అందరూ మొక్కలు నాటి చెట్లను పెంచాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఈ సంధార్భాన్ని పురస్కరించుకొని ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ మహేందర్, అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్, డిజిఎం పర్సనెల్ ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీతా, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టాట్స్ అధికారి జె.సునీత, ఓసిపి-3 పర్యావరణ అధికారి వేణుకుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, ఐటీ ప్రోగ్రామర్ అశ్వని, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎస్టీ రోస్టర్ విధానం అమలుపై సమీక్షా సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ జూన్ 05 (జనంసాక్షి) :** సింగరేణి ఉద్యోగుల పదోన్నతుల్లో ఎస్టీ రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని చీఫ్ లైజనింగ్ అధికారి అండ్ జనరల్ మేనేజర్ ఇల్లందు వి.కృష్ణయ్య అన్నారు. ఆర్జీ 2 ఏరియా అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడితో కలిసి ఏరియాలో అమలు చేస్తున్న రోస్టర్ విధానాన్ని ఆయన పరిశీలించారు. రికార్డులు తెప్పించుకొని వాటిని తనిఖీ చేశారు. ఎస్టీ ఉద్యోగులకు కేటాయించిన పదవులను వారితోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఏ.భాస్కర్ రావు, బి.నాగేశ్వర రావు డి.పంతులు, ఆర్జీ-2 ఏరియా నాయకులు శంకర్ నాయక్, జె.ఉమేష్ రావ్, ఎల్.తిరుపతి ,



అధికారులు డిజిఎం పర్సనెల్ ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ వేములవాడ పట్టణ కార్యదర్శిగా

## బీజేపీ పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ

**వేములవాడ (జనంసాక్షి):** బీజేపీ వేములవాడ పట్టణ కార్యదర్శిగా నియమిస్తూ బచ్చు వంశీకృష్ణ నియామక పత్రాన్ని పట్టణ అధ్యక్షులు డా॥ రాపెల్లి శ్రీధర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరినప్పటినుంచి ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి జాతర గ్రౌండ్‌కు సంబంధించిన బచ్చు వంశీకృష్ణకు ఈ బాధ్యతను అప్పజెప్పడం జరిగిందని అన్నారు. నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్‌కి, జిల్లా అధ్యక్షుడు రెడ్డబొయిన గోపికి ,రాజన్న సిరిసిల్ల కాషాయ దళపతి ప్రతాప రామకృష్ణ కి పార్టీ సీనియర్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు .బిజెపి పార్టీ బలోపేతానికి అంకిత భావంతో సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

### ఆర్జీ-2 ఏరియా ఎస్సీఓపి క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక



**యైటింక్లయిన్ కాలనీ జూన్ 05 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఎస్సీఓపి క్లబ్ 8 ఇంక్లైన్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులను గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఇందులో ఎస్సీఓపి క్లబ్ సెక్రటరీగా ఎస్. సంతోష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎస్ ఈశ్వర్ రెడ్డి, ట్రెజరర్‌గా బిటి మురలి కృష్ణ కల్చరల్ సెక్రెటరీగా ఎం. జనార్దన్, స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ. నర్సింహామూర్తి, లేడీస్ రిప్రెజెంటేటివ్‌గా ఎం.అశ్వినిలు ఎన్నికైనట్లు ఆర్జీ-2 యాజమాన్యం తెలిపింది.

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కలిసిన వొడితల ప్రణవ్

**హుజూరాబాద్, జూన్ 5 ( జనంసాక్షి ) :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును గురువారం ఆయన నివాసంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్కు పార్టీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు. హుజూరాబాద్ లో ప్రణవ్ మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని కొనియాడారు. ఇలాగే ముందుకు సాగుతూ ప్రజల ఆదరణను పొందుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి సీట్లు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోటి, యూత్ కాంగ్రెస్ నాయకులు రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, అజయ్, ప్రణయ్, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.